
ఓ నా చిన్ననాటి నేస్తమా...!

శంకరం...!

నమస్కారాలు...

మనం కలుసుకొని చాలా ఏండ్లయింది. ఉత్తరాల ద్వారా పలుకరించుకొనీ ఏండ్లు గడిచాయి. ఎందుకో మిత్రమా...! నీతో మనసువిప్పి మాట్లాడాలనిపిస్తుంది. అంతకంటెముందు నా హృదయాన్ని నీముందు విప్పిపరచాలని ఈ లేఖ రాస్తున్నాను. ఎంతైనా మనం బాల్యస్నేహితులం కదా...! వట్టి స్నేహితులం మాత్రమేకాదు... ప్రాణస్నేహితులం...




ఎంత సుదీర్ఘకాలం మిత్రమా...! పాతికేళ్లు... ఇరవైఐదేళ్లుగా నా ఊరికి దూరంగా గడుపుతున్నాను. సర్వసంపదలకు సృష్టికర్తలైన నా గ్రామ ప్రజలకు దూరంగా బతుకుతున్నాను. పదేళ్లక్రితం వరకు అప్పుడప్పుడు ఊరికి వచ్చినా ఒకటి రెండు రోజులే ఉండేవాన్ని కదా...! ఆ సమయంలో మిత్రుల్ని కలుసుకుంటానికే సరిపోయేది... అందుకే మిత్రమా ఈ పాతికేళ్లుగా నేను గ్రామాలకు దూరంగా ఉంటున్నట్టే...!

మైడియర్ దోస్త్...!

ఈ రణగణ ధ్వనుల మధ్య, అర్థంలేని వేగం మధ్య నేనెలా ఉంటున్నానో నాకే అర్థం కావడం లేదు. పెదవులపై నవ్వులు... హల్లో హల్లోలు. హాయ్ హాయ్‌ల మధ్య విసిగిపోతున్నాను మిత్రమా...! ఈ నగర సంక్లిష్టతను కృత్రిమత్వాన్ని భరించలేకుండా ఉన్నాను. ఫ్రైలు, రోస్టులు, సాంబార్లు తినితిని రుచీపచీ లేకుంటయింది దోస్త్... మొక్కజొన్న పెరడిదగ్గర తుమ్మపొరకతో తంపులు పెట్టుకొని కంకులు కాల్చుకొని తిన్న విషయాలు జ్ఞాపకం వస్తున్నాయి. అనుపకాయలు పాతకుండలో ఉడకబెట్టుకొని తింటే ఎంత మజాగా ఉండేది. పల్లి మోపులకొద్దీ చేల్లోంచి పీకి కాల్చుక తినేవాళ్ళం. ఇక్కడ రూపాయిన్నర కొక కంకి, రూపాయికి ఐదో పదో పల్లికాయలు కొనుక్కొని తింటున్నాము దోస్త్...ఈ బస్తీ జీవితంతో మొహం వాచున్నాను.

నాలుగున్నర దశాబ్దాలకు పైగా జీవితం ఎలాగూ ముగిసింది. బతికినంత కాలమెలాగూ బతకం... ఓసారి బాల్యాన్ని, ఆ బతుకును నెమరువేసుకుందా మనిపిస్తుంది మిత్రమా...! మన ఊరి విషయాలు తెలుసుకోవాలనిపిస్తుంది.

ఓ నా ప్రాణమిత్రమా...!

శంకరం...!

మన మిత్రులందరిలో నువ్వొక్కనివే ఊర్ని పట్టుకొనుంటున్నావు. మీ నాన్న అకాలమరణం వల్ల చదువు సాగించలేక వ్యవసాయంలో స్థిరపడ్డావు. మట్టినే నమ్ముకొని బతుకుతున్నావు. మేమంతా చెట్టుకొకలం పుట్టకొకలమన్నట్టుగా విడిపోయాం. మేమంతా చిన్నప్పుడు రైతేరాజని ఉబ్బించాం...మరి నీ రైతు రాచరికమెలా ఉంది మిత్రమా...! కుశలంగా ఉన్నావా మరి...!

మనందరివీ వ్యవసాయకుటుంబాలే అయినా

పేషెంట్ : డాక్టర్! మీరు వ్రాసి
ఇచ్చిన మందులన్నీ దొరికాయి కానీ
ఈ క్రిందది మాత్రం ఎక్కడ తిరిగినా
దొరకడం లేదు.
డాక్టర్ : అది ఎలాగు దొరుకుతుం
దయ్యా, అది నా సంతకం.
గంగాధర్



మన బాల్యమెంత హాయిగా గడిచిపోయింది
దోస్త్... మనం పనిలో సౌందర్యాన్ని చూశాం...
వ్యవసాయపనులు చేస్తూ చదువుకున్నాం. చదు
వుకుంటూనే పనులు చేశాం. జేబులొక్క పైసాలే
కున్నా తూనీగల్లా ఎగిరేవాళ్లం. కబడ్డీ, వాలీ
బాల్, చిర్రగోనె లాంటి దేశీయ ఆటలాడుకునేవా
ళ్లం. మనం బడికిపోయే తోవలో పొలాలకు నీళ్లు
పారే కాలువుండేది గుర్తుందా... ఆ కాలువను
జీలం నదంటూ ఆనందించేవాళ్లు. నన్ను చాణ
క్యుడిగా, జుట్టు చంద్రమౌళిని చంద్రగుప్తుడుగా,
భూమానందంను అలెగ్జాండర్‌గా, మన పురుషో
త్తమరావును పురుషోత్తముడుగా అనుకుంటూ
మనం చదివిన చరిత్రను తిరగేసుకునేవాళ్లం.
ఓసారి అలెగ్జాండర్, పురుషోత్తముల మధ్య
యుద్ధం చేయించాం జ్ఞాపకముందా...! పురుషో
త్తం విసిరిన రాయి తాకి భూమానందం వేలు
పచ్చడైంది యాదికుందా...? అప్పుడు మన
మెంత బాధపడ్డాం...? పురుషోత్తముడు గెలవ
డమే నా కిష్టమన్న సంగతి నీకు తెలుసుకదా...!
ఇప్పుడు మన జీలంనది రోడ్డుకింద పడిపో
యింది కదా దోస్త్...!

ప్రొద్దున లేస్తేనే మనం సామూహిక మలవిస
ర్జన కన్నట్టుగా చెరువుదిక్కు వెళ్లేవాళ్లం. చెర్లో
ఈదుతూ స్నానాలు చేసేవాళ్లం. ఈ చివర్నుండి
ఆ చివరకు జిలుమల్లా ఈదుకుంటూ పోయేవా
ళ్లం. ఓసారి చెరువుమధ్య వెళ్లింతర్వాత నాకు
ఈదడం కష్టమైంది. మరోసారి నాటులో ఇరుక్కు
పోయాను. నువ్వూ భూమానందం నన్ను రక్షిం
చారు జ్ఞాపకముందా...? వెనుకీతగొడుతూ మన
మెంత ఆనందించేవాళ్లం...? మనకు ఈత
నేర్పిన రామచంద్రం సారు బాగున్నాడా
దోస్త్...?

మనకా చెరువుతో ఎంతో అనుబంధముండేది.
మన బడిదగ్గరే కదా చెరువు. మార్చినెలలో
పచ్చీతకాయలు తోలువొలిచి తెల్లనిగింజల్ని కడు
క్కొని తినేవాళ్లం... ఏప్రిల్, మే నెలల్లో ఈత
పండ్ల నేరుకుతినేవాళ్లం... చెరువుగట్టు మీదున్న
రామప్పగుడి దగ్గరున్న బండలపై కూర్చునేవా
ళ్లం... చెట్లనీడకు పడుకొని చదువుకునేవాళ్లం...
బెస్తవాళ్లు చేపలుపడుతుంటే ఎగిరి గంతులేస్తూ
చూస్తుండేవాళ్లం... పగిలిపోయిన కుండపెం
కుల్ని నీళ్లమీదికి విసిరేస్తూ ఆనందించేవాళ్లం...
మనం ప్రకృతి ఒడిబిడ్డలుగా పెరిగాం. చెరువుకు
మరో పక్కనున్న గుట్టనెక్కాలని ముచ్చటపడ్డాం
మనం. రామచంద్రం సారు మనల్ని వెంటబెట్టు
కొని గుట్టెక్కించాడు. అంతెత్తున్న గుట్టెక్కి మన
మెంత ఆనందించాం సోదరా...! ఎక్కేటప్పుడు
సులభంగానే ఎక్కాం కాని దిగేటప్పుడు ఆయా
సపడ్డాం...అయినా ఆ రోజు మనమెంత సంతో
షం పొందామో గుర్తుంది కదా...!

మనమెన్ని సాయంత్రాలు పరీక్షల సమ
యాల్లో రామప్పగుడి దగ్గర కూచొని చల్లగాలి
నాస్వాదిస్తూ చదువుకున్నామో...? అప్పుడు
మన జేబుల్లో ఒక్కపైసా లేకున్నా ఎంతో తృప్తుం
డేది. డబ్బుమీద ధ్యాసే ఉండేదికాదు. నాకు
బాల్యం జ్ఞాపకం వచ్చినప్పుడల్లా మనం చిన్నత
నంలో చదువుకున్న సుభద్రాకుమారి చౌహాన్
హిందీపద్యం జ్ఞాపకం వస్తుంటుంది.

మిత్రమా...!

నాకు మన ఊరు జ్ఞాపకమంటే బాల్యం జ్ఞాప
కాలన్నట్టే. మనం తిరిగిన ప్రదేశాలు, చెట్లు,
గుట్టలూ, ఆడిపాడిన స్థలాలూ అన్నీ జ్ఞాపకం
వస్తుంటాయి. మనం మన బడి దగ్గరున్న రాళ్ల
మీద మన పేర్లు చెక్కుకున్నాం జ్ఞాపక
ముందా...? ఆ పేర్లింకా ఉన్నాయేమో ఒక్క
సారి చూసి లేఖ రాస్తావా...? చెలుకల దగ్గరున్న
తుమ్మచెట్లను తొలిచి మన స్నేహానికి గుర్తుగా
అక్షరాలను రాసుకున్నాం జ్ఞాపకముందా...?
మరా అక్షరాలు క్షరం కాకుండా ఉన్నాయా
దోస్త్...? మన బాల్యమెంత కల్లాకపటం లేకుండా
గడిచింది మిత్రమా...! మన చిన్నతనంలో జరి
గిన కొన్ని సంఘటనలు జ్ఞాపకం వస్తే పడీపడీ
నవ్వాలనిపిస్తుంది. కానిక్కడ బిగ్గరగా, మన
నవ్వడం కూడా మోటీకదా దోస్త్...! ఓ
స్ఫూర్తిగా నవ్వడం కూడా మోటేకదా దోస్త్...! ఓ
రోజు భూమానందం నెక్కరు విడిచి దొడ్డికి
పోతున్న కిష్టారెడ్డి నెక్కరెత్తుకు పోయింది జ్ఞాపక
ముందా...? ఏందంటే నేను శ్రీకృష్ణున్న
న్నాడు...మనమప్పుడు పడీపడీ నవ్వాం.

అప్పటి మన బతుకులెంత కల్లాకపటం లేని
బతుకులు మిత్రమా? మన మప్పుడప్పుడు
పుల్లన్న వాళ్లింట్లో చదువుకునేవాళ్లం కదా! మన
కప్పుడు కాళ్లగోళ్లనే పదానికర్థమేంటో తెలి
యదు. ఆ మాట నేనన్నప్పుడు వాళ్లక్క పడీపడీ
నవ్వటం నాకింకా జ్ఞాపకముంది. ఎంత నిష్కల్మ
షమైన నవ్వు వొస్తది...? డబ్బుతోనే సుఖముం
టుందన్న విషయం తప్పని నాకనుభవాలు
నేర్పాయి దోస్త్. ఇప్పుడు సంపాదన బాగానే
ఉన్నా అప్పటి సంతృప్తి లేదు మిత్రమా...!

నేనూరికెంత దూరంగా ఉన్నా నా మనసు
మాత్ర మక్కడే తిరుగుతుంటుంది దోస్త్... ఆ పరి
సర ప్రాంతాలే నా కళ్ళముందు కదులుతుం
టాయి. నేను బాల్యాన్ని మననం చేసుకూం
టూనే ఉంటాను... మన చిననాటి స్నేహితులం
దరి క్షేమ సమాచారాలను తెలుపుతావు కదా
దోస్త్...!

ప్రియమిత్రమా! ఈ లేఖలో అక్కడక్కడ అక్ష
రాలు మసకమసకగా ఉన్నట్టు గమనిస్తున్నావు
గదా...! అవి నేనీ లేఖ రాస్తుండగా నా కన్నీటితో
తడిసిన అక్షరాలు. నా కనుకొలుకుల్నుండి
జారిన నీటి బిందువులతో తడిసి ముద్దయిన అక్ష
రాలవి.. నా బాల్యం, మిత్రులు, ఊరు గురించి
జ్ఞాపకం చేసుకుంటుంటే నా కళ్ళనుండి నీటి
బొట్లు రాలుతూనే ఉంటాయి దోస్త్.. ఉద్యోగరీ
త్యానో మరెన్నో కారణాల వల్లనో ఊళ్ళకు దూర
మవుతున్న నాలాంటి వాళ్లకీవేదన తప్పదేమో
మిత్రమా...

సరేకాని దోస్త్... మనం పొలాల్లో కెళ్లినప్పుడు
పచ్చిపాలలా ఉన్నాయని చెలిమ నీళ్లు తాగేవా
ళ్లం గుర్తుందా! ఆ చెలిమ ఇంకా ఉందా దోస్త్...
నల్లా నీళ్ళతో మొహం మొత్తున్న నాకు ఆ నీళ్లు
తాగాలని మనసువ్విళ్ళూరుతుంది మిత్రమా...
అదిప్పుడు సాధ్యమవుతుందా?

మనూరి కాలువలో నీళ్లు తన్నుతూ నడవాల
నుంది.. పండ్లతో గీరుతూ పచ్చిపెసరుకాయ
తినాలనుంది... మన బతుకమ్మ వాగు ఇసుకలో
పిచ్చుకగూళ్లు కట్టాలనుంది... గోళీలాడుతూ
టొంగ –దేకుతూ వేళ్ళకు రక్తం కారించుకోవాల
నుంది... మట్టిలో, దుబ్బలో దుమ్మొదుమ్ముగా
ఎగురుతూ బట్టలను మురికిమయం చేసి తిట్లుతి
నాలనుంది... పచ్చికందికాయతింటూ పండ్లకు
గారపట్టించుకోవాలనుంది... నాలో మధ్యతరగతి
విలువలెప్పుడో ప్రవేశించాయి... ఇవన్నీ ఎలా
సాధ్యమవుతాయి దోస్త్... నా పిల్లల్లోనైనా ఆ జీవి
తాన్ని చూసుకోవడం సాధ్యం కాలేదు...
వాళ్ళను సృజనాత్మకతకు దూరం చేస్తూ పుస్త

ప్రియమిత్రమా! ఈ లేఖలో అక్కడ
క్కడ అక్షరాలు మసకమసకగా ఉన్నట్టు
గమనిస్తున్నారు గదా...! అవి నేనీ లేఖ
రాస్తుండగా నా కన్నీటితో తడిసిన అక్ష
రాలు. నా కనుకొలుకుల్నుండి జారిన
నీటి బిందువులతో తడిసి ముద్దయిన
అక్షరాలవి.. నా బాల్యం, మిత్రులు,
ఊరు గురించి జ్ఞాపకం చేసుకుంటుంటే
నా కళ్ళనుండి నీటి బొట్లు రాలుతూనే
ఉంటాయి దోస్త్.

కాల పురుగులా మార్చక తప్పడంలేదు దోస్త్...

ఓ నా ప్రియాతి ప్రియ మిత్రమా...

నా ఊరివాళ్ళ సంగతులు నాకు సవివరంగా చెబుతావా దోస్త్...

డబ్బు సినిమా చూడటానికోసారి అర్ధరూపా యిచ్చాను కుందెల్లమ్మకు. ఆ అర్ధరూపాయికి వెయ్యిసార్లైనా కృతజ్ఞతలు చెప్పిందామె.. వంగి పోయిన నడుంతోనైనా ఆమె క్షేమంగా ఉందేమో చెబుతావా దోస్త్... కల్లాల వెంట తిరు గుతూ బజ్జీలమ్ముకునేవాడు పోచయ్య... మన మాతని దగ్గరవడ్లు పోసి మడుగులు కొనుక్కునే వాళ్ళం. ఆ పోచయ్య బాగున్నాడేమో చెబు తావా దోస్త్... ఇప్పుడింకా కల్లుమండువల కాడ తిరుగుతున్నాడా పోచయ్య? కందగడ్డ, రేగి పండ్లు, జామపండ్లు, మామిడి పండ్ల గంపలు మోసే తెనుగురామయ్య తలబొప్పికట్టింది... భుజాలు కాయలు కాశాయి... ఆ భుజాల కాయలు కరిగిపోయి రామయ్యిప్పుడు బాగు న్నాడా? అలాగే పళ్ళమ్ముతూనే బతుకుతు న్నాడా...

సరేకాని మిత్రమా! ఆరె సాంబయ్య గుర్తు న్నాడా? నువ్వెక్కన్నే ఉంటున్నావు కదా... గుర్తు లేకుండా ఏడికి పోతాడు? తోలుబొమ్మలా డిస్తూ అద్భుతంగా పాటలు పాడేవాడు. వేలాది ప్రేక్షకుల్ని ట్రాన్స్‌లోకి తీసుకుపోతున్నట్టు ప్రద ర్శనలిచ్చేవాడు... అతడిప్పుడేం చేస్తున్నాడు? ఆతని తోలుబొమ్మలాట చూడాలనుండి.. సాధ్య మవుతుందా? మన చిన్నతనంలో చిందు భాగో తులు, మిత్రిరయోగార్లు, శారదాకాళ్ళు కచ్చేరు దగ్గిర ఆడుతుంటే రాత్రంతా చూసేవాళ్ళం మనం. ఒక్కోసారి అక్కడే నిద్రపోయే వాళ్ళం... ఆ చిందుమాదుగ చంద్రయ్య వేషాలే స్తున్నాడా? మిత్తిరెంకలుయ్య ఆడవేషం వేస్తు న్నాడా? శారదాకాడు వెంకట్రాముడు డోల్లో కొస్తున్నాడా? గంగిరెద్దుల వాళ్ళ ఆటలు, బుడిగె జంగాల పాటలు నాకు వినాలనుంది మిత్రమా! తలమీద చెంబుతో ఉరుకులయ్యోరు ఇప్పుడూ పరుగిడుతున్నాడా? ఉయ్యాల పాటలు పాడే భూమక్క కంచుకంఠం ఊర్నిండా ఖంగుమంటుందా? ఒక్కసారి వీళ్ళగూర్చి తెలు సుకొని చెప్పు మిత్రమా... వాళ్ళతో తనివిదీరా మాట్లాడాలనుంది. సాధ్యమవుతుందా సోదరా!

మనం దొరగారి గడి ముందు ఆడుకునేవాళ్లం పాత డబ్బా రేడియోలో సిలోన్ పాటలు వినేవా ళ్ళం... దొరగారిగడి పాపాల పుట్టని మనక ప్పుడు తెలియదు... ఇప్పుడా గడిఎలా ఉంది మిత్రమా...

ఓ నా ప్రాణమిత్రమా!

రాయాలంటే చాలా విషయాలే ఉన్నాయి. మన జ్ఞాపకాలన్నీ రాస్తూపోతే ఓ పెద్ద పుస్తకమే అవుతుంది... నేనవన్నీ రాయనుకాని మరికొన్ని విషయాల గుర్చి తెలుసుకోవాలనుంది.

గడుకమల్లు తింటూ దృఢంగానే ఉన్న మాదిగ బుచ్చయ్య ఇప్పుడు మంచిగున్నాడా?

# కథ




జీవితమంతా ఊరి బర్లు కాయడానికే వెచ్చించిన బర్ల హనుమయ్య సంగతి సరేకదా... కమ్మరి బక్కయ్య కాల్లు, వడ్లీరయ్య చేతులంటూ మనం దుమ్ముదుమ్ముగా ఎగిరేవాళ్లం గుర్తుందా.... మరా కమ్మరి కొలిమింకా తన పని చేస్తుందా? వడ్లీరయ్యకు బాడిసె చేతిలో పట్టుకోవడం చేతన వుతుందా? కుమ్మరి సారెపై ఎన్నో విన్యాసాలు చేసేవాడు కుమ్మరి మల్లయ్య... నేనిప్పుడూల్లో కొస్తే కుమ్మరి సారెను చూడొచ్చా? గొల్ల రాజ మల్లు ఇప్పటికీ పైకి మలిచే ధోతీ కడ్తున్నాడా? భుజంమ్మీద గొంగడలాగే ఉంటుందా?

పద్మశాలీల ఇండ్లలోని మగ్గం గుంటలు కూడి పోతాయనుకుంటాను... మగ్గం నాడెలమోత విన బడటంలేదా? ఉష్ ఉష్ అంటూ షరిజేసే ధ్వను లను వింటున్నావా? చెప్పు దోస్త్...

ఓ నా ప్రియమిత్రమా! శంకరం...

మనమంతా ఒకసారి కలిసిమాట్లాడుకోవాల నుంది... మన స్నేహాన్ని గుర్తు చేసుకోవాల నుంది... మనం బాల్యంలో చేసిన చిలిపి పను లను మననం చేసుకోవాలనుంది. మనమంతా కలిసి అల్లమురబ్బా, కుడుములు తినాలనుంది. ఇవన్నీ సాధ్యమవుతాయేమో ఆలోచించు... నేనిప్పుడిక్కడ ప్రొఫెసరన్న విషయం నీకు తెలుసు కదా...

చివరగా ఒక్క విషయం దోస్త్... మా అమ్మా నాన్నలు భూమికే అంకితమై బతికారు కదా... మట్లో కలిసిపోయారు.. వాళ్ళు పోయింతర్వాత నేనూరికి రావడం పూర్తిగా బందయింది కదా దోస్త్... అయినా ఊరి జ్ఞాపకాలు నన్ను వెంటా డుతూనే ఉన్నాయి. మరి మా పాలి వాళ్ళ సంగ తెలా ఉంది? మా చిన్నాన్న తనమీది ఇంతెత్తు రుమాలుతో పొగాకు నములుతూనే ఉన్నాడా? మరో చిన్నాన్న నోట్లో మూరెడు పొడుగు వేపపు ల్లేసుకొని అది అరిగేంత వరకు తోముతూనే ఉన్నాడా? మా పాలివాళ్ళ పిల్లలు ఎండిన డొక్కలతో నాగేటి చాల్లకే అంకితమై బతుకుతు న్నారు కదూ? మా వాళ్లెలా ఉన్నారో చెప్పు దోస్త్... మన ఊరి ఉమ్మడి మంచినీళ్ళ బావి దగ్గర కొట్లాటలింకా అలాగే జరుగుతున్నాయా...

డబ్బు సినిమా చూడటానికోసారి అర్ధ రూపాయిచ్చాను కుందెల్లమ్మకు. ఆ అర్ధరూపాయికి వెయ్యిసార్లైనా కృతజ్ఞ తలు చెప్పిందామె.. వంగిపోయిన నడుంతోనైనా ఆమె క్షేమంగా ఉందేమో చెబుతావా దోస్త్... కల్లాల వెంట తిరుగుతూ బజ్జీలమ్ముకునేవాడు పోచయ్య... మనమాతని దగ్గరవడ్లు పోసి మడుగులు కొనుక్కునేవాళ్ళం. ఆ పోచయ్య బాగున్నాడేమో చెబు తావా దోస్త్...

ఇంకేం రాయను దోస్త్?

ఎంతరాసినా తరిగేది కాదు కదా...

సవివరంగా లేఖ రాస్తావు కదా దోస్త్...

నీ లేఖ కోసం వేయికళ్ళతో ఎదిరిచూస్తుం టాను...

మిత్రమా! లేఖ ముగిస్తుంటే మరో సంగతి జ్ఞాపకం వచ్చింది... మన ప్రియాతి ప్రియతమ మిత్రుడు విజయసారధి మరణించాడని తెలి సింది. ఎంత మంచివాడు విజయసారథి... ఎందుకంత తొందరపడి తాను నమ్మే దేవుని దగ్గ రికెళ్లాడు? ఈ విషయం తెలిసిన రోజంతా నేను మనిషినే కాలేదు. ఆ రాత్రి నా కంటిమీద కునుకు లేదు... నాగదిలో ఒంటరిగా పడుకొని తనివితీరా ఏడ్చాను దోస్త్... ఎంత ఏడ్చినా సుదూరతీరా లకు వెళ్లి పోయిన విజయసారథిని తేగలమా మిత్రామా! మన మిత్రుని పిల్లలు వంశీధర్, విద్యాధర్ నా కళ్ళముందు తిరిగుతున్నారు దోస్త్.. ఆ పిల్లలు జ్ఞాపకం వచ్చి నా పిల్లల గూర్చి ఒక్కమాట చెప్పాలనిపిస్తుంది మిత్రమా...

నాగేటి చాళ్ళకే అంకితమై బతికే కుటుం బంలో పుట్టిన నేను నా పిల్లలకు నాగలంటే ఇదని బొమ్మగీచి చెప్పాను. ఇది 'షిప్' అని బొమ్మ చూపాను.

నా కొడుకు ఒక్కగానొక్క కొడుకు కంప్యూటర్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. అమెరికాకు వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు... నేను ఊరొదిలి పొట్ట కూటికోసమిక్కడికొస్తే నా కొడుకు దేశాన్నే వది లిపెట్టి పోతానంటున్నాడు... తాను ముందు సెటిలైతే తన చెల్లెల్ని తీసుకెళ్ళొచ్చు అంటు



ఇప్పటికి చాలాసార్లు పెళ్లిచూపులకు వెళ్లాను ఒక్క సంబంధం కూడా కుదరలేదు వాపోతూ అన్నాడు శరత్.

'ఎందుకనీ' అడిగాడు ఈశ్వంత్. తెలీదు అదేమిటో విచిత్రం ప్రతిసారీ నాతోపాటు వచ్చేవారికి సంబంధం కుదిరిపోతోంది. చెప్పాడు శరత్.

చందూవంశీ
ప్రొద్దుటూరు

న్నాడు. ఇప్పుడా ప్రయత్నమే తీవ్రంగా చేస్తున్నాడు. నాలాగే ఎంతో మంది తల్లిదండ్రులు ఆనందమో ఆందోళనో తెలియని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు దోస్త్.. గ్లోబలైజేషన్ వల్ల మనుషుల మధ్య భౌతిక దూరం తగ్గుతున్నట్టనిపిస్తున్నా మానసిక దూరం శతసహస్రయోజనాలు పెరుగుతున్నట్టనిపిస్తుంది దోస్తే...

ఉంటాను దోస్త్...

సెలవిప్పటికీ... స్నేహమెప్పటికీ... పొడిపొడిగా కాకుండా ఆప్యాయంగా ఆర్ద్రంగా లేఖ రాయి...

నీ ప్రియమిత్రుడు
మధుసూదన్

ప్రియాతిప్రియమిత్రులు
మధుసూదన్‌కు
నమస్కారములతో...

నీ లేఖ చేరింది... ఈ వారం రోజుల్లో పదిసార్లకు పైగా చదివానాలేఖను... అది లేఖ మాత్రమే కాదు. నీ హృదయం...అందులోని ఒక్కో అక్షరమూ నీ కన్నీటితో తడిసిముద్దయింది. ఆ అక్షరాల వెంట పరుగిడుతున్న నా కళ్లూ వర్షించాయి. నీ కు ఊరిపై ఉన్న అవ్యాజానురాగానికి నా జోహార్లు... కాని నీ లేఖకు ఏం సమాధానం రాయాలో నా కెంత ఆలోచించినా తోచడం లేదు. నేను రాస్తున్నవి నీ ప్రశ్నలకు జవాబులు కాకున్నా నాకు తోచినవరకు రాస్తున్నాను.

నువ్వూహిస్తున్నట్టు ఊళ్ళు మునుపట్లా లేవు.. అట్లని ఊళ్ళు ఊళ్ళుగానే లేవంటే నేనంగీకరించను. ఎంత మారినట్టనిపించినా పట్నంలో ఉన్నంత కృత్రిమత్వమేం లేదు. నీ లాంటి వాళ్లు పల్లెలకు దూరంగా ఉండటం వల్ల ఊరు మీదికి మనసు మర్లినట్టుంది. అది సహజమే... కానీ ఇక్కడుంటున్న వాళ్లు చాలా మంది ఊళ్లో ఉండటం పాపమన్నట్టుగా పట్నాల కెగబడుతున్నారు. కొన్నిండ్లలో దీపం పెట్టేదిక్కు కూడా లేకుంటయి పాడుపడుతున్నాయి. పట్నాలలోని రణగొణ ధ్వనులు లేని మాట నిజమే ఇక్కడ. కానీ ఎక్కువ సంఖ్యలోనే స్కూటర్లున్నాయి. వాటి ధ్వనితో పాటు పోలీసులు బూట్ల చప్పుడు తుపాకీ మోతలు అప్పుడప్పుడు వినబడుతూనే ఉన్నాయి.

నువ్వు మన ఊరి వృద్ధతరం వాళ్ళగూర్చి రాశావు. ఆ తరంలోని చాలా మంది ఇదువరకే రాలిపోయారు. ఇంకో పదేళ్ళయితే వాళ్లతరం పూర్తిగా కనుమరుగవుతుంది. వాళ్ళతో పాటు ఆ ప్రేమలూ, అనురాగాలు అవీ తుడుచుకుపోతాయనిపిస్తుంది. జానపద కళాకారుల సంగతీ అంతే.. అప్పుడప్పుడు వస్తున్నా వాళ్లనాదరిస్తున్నవాళ్లు తక్కువే... ఇంకొన్ని రోజులయితే అదీ పోతుంది. మన పక్కూళ్ళోనే సినిమా థియేటరుంది..

మిత్రమా...

చాలా ఊళ్ళలోకి లాగా మనూళ్లోని కూడా రూపాయి ప్రవేశం జరుగుతూనే ఉంది. డబ్బు వెంటబడటం పెరుగుతున్నది. సంపాదన సంపాదనంటూ వెంపర్లాడటం ఎక్కువవుతున్నది. నువ్వు ఊళ్లోకొచ్చినా మనుపట్లా గడ్డపెరుగు పోసి అన్నం పెట్టే వాళ్లు... తంపులు పెట్టి మొక్క జొన్న కంకులు కాల్చిచ్చేవాళ్లు దొరకడం తక్కువే. ఎందుకంటే పాలు హోటళ్ళకమ్ముతున్నారు. కంకులు పక్కటౌన్లో కాల్చి అమ్ముకుంటున్నారు. అయినాసరే నేనున్నానుగా నీ కిష్టమున్నన్ని కంకులు తిందువుకాని రా....

మనం జీలం నది రోడ్డుకింద పోయింది. మనం పేర్లు చెక్కుకున్న రాళ్లను ఇండ్లకొరకు పగులగొట్టుకు పోయారు. చెట్లూ నరికేశారు.. పాలలాంటి తియ్యని నీళ్ళనిచ్చే చెలిమెప్పుడో ఎండిపోయింది. ప్లాస్టిక్ వాడకం పెరిగి కుమ్మరి సారెప్పుడో మూలపడిపోయింది. ఎంతో మంది పెళ్ళిళ్లు చేసిన చాకలివాళ్ళ పల్లకీలు తుప్పుపట్టాయి. సాలెలల మగ్గం చప్పుడు కలికానికి కుడా వినబడవు... భూమక్క ఉయ్యాలపాటల గొంతెప్పుడో ఆగిపోయింది... ఆమె పాటల నెవరూ నేర్చుకోలేదు..

ప్రాణ మిత్రమా....

నువ్వు తప్పకుండా ఊళ్ళోకి రా... నాగేటి చాళ్ళకే అంకితమై బతుకుతున్న మట్టి మనుషుల బతుకువెతలను చూడు... బతుకు తెరువు లేక పొట్టచేతిలో పట్టుకొని ఊళ్ళొదిలిన వాళ్ళ గూర్చి తెలుసుకో నీ పాలివాళ్ళ పిల్లల చీమిడి ముక్కులను, చిరిగిపోయిన నెక్కరు బతుకులను గమనించు.... మోకాలుబంటి దిగుబాట్లో నాగలి దున్నుతున్న బతుకుల గూర్చి మననం చేసుకో...

నువ్వు మనూరికి రా మిత్రమా!

కాని నిన్ను నిద్రలేపడానికి మునుపట్లా కోడి కూతలు, పక్షుల అరువులు వినబడవు. ఇప్పుడు మేం పౌల్ట్రీ చికెన్నే తింటున్నాం... మీ ఇంటి ముందున్న చింతచెట్టు నెప్పుడో నరికేసారు. మా ఇంటి ముందు చెట్టుగతీ అంతే... మన చెర్లో ఇప్పుడు రవ్ చేపలు కలిపారు. అవి పాపెర్లను, బొమ్మచేపలను మింగేసాయి. మనకిప్పుడు రవ్‌లే దొరుకుతాయి. మనం ఆడుకున్న స్థలాల్లో ఇప్పుడు ఇండ్లు వెలిసాయి.

మిత్రమా...!

ఇలా ఎన్నిని రాస్తూ పోవడం... ఊళ్లో ఎన్నో మార్పులొచ్చాయి... ఆ మార్పులన్నీ చెడ్డవని నేను చెప్పడం లేదు... కాని ఇదువరకున్న కొంత మంచీ మార్పుల్లో తుడుచుకు పోతుందని మాత్రం చెప్పగలను.. ఏదేమైనా నీకు ఊళ్ళంటే ఉన్న కాల్పనిక భ్రమలను తొలగించుకొని మనూరికిరా... అప్పుడుగాని నీకు వాస్తవ పరిస్థితులు అవగతం గావు...

మిత్రమా! ఎన్ని మార్పులొచ్చినా ఇప్పటికీ సృష్టికర్తల చిరునామా మాత్రం ఊరేనన్నది మరిచిపోకు... నువ్వెప్పుడొస్తున్నావో తెలిపితే పాత మిత్రులందర్నీ కలిసే ఏర్పాటు చేస్తాను... నాకు సాధ్యమైనంతవరకు ఈ ప్రయత్నం సఫలమయ్యేలా చూస్తాను...

నువ్వు తప్పకుండా వస్తావు కదూ...

నీకు ఇక్కడ కొన్ని చేదు అనుభవాలూ ఎదురు కావచ్చు... అయినా నువ్వున్న చోటు కంటెక్కువ అప్యాయతనే చూస్తావు. అంత కంటే చాలా తక్కువ కృత్రిమత్వాన్నే గమనిస్తావు.

ఏదేమైనా నువ్వు మనూరికి వస్తాననడం నాకెంతో ఆనందంగా ఉంది. కాని ఒక్కమాట...

ఊళ్ళంటే ఇలాగే ఉండాలన్న కాల్పనిక భ్రమల్లో ఉండదలుచుకుంటే మాత్రం నువ్విక్కడికి రాకు....

వాస్తవ పరిస్థితులను చూడదలుచుకుంటే మాత్రం రా...

అభినందనలతో....

నీ మిత్రుడు
శంకరం

★

మిత్రమా! ఎన్ని మార్పులొచ్చినా ఇప్పటికీ సృష్టికర్తల చిరునామా మాత్రం ఊరేనన్నది మరిచిపోకు... నువ్వెప్పుడొస్తున్నావో తెలిపితే పాత మిత్రులందర్నీ కలిసే ఏర్పాటు చేస్తాను... నాకు సాధ్యమైనంతవరకు ఈ ప్రయత్నం సఫలమయ్యేలా చూస్తాను...